నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 12 ఆగస్టు 2024 | పేజీలు 8



# హై-లెవల్‌కు నోచుకోని వంతెనలు

ఏళ్ల తరబడి నుండి ఆ వంతెనలు హై లెవెల్‌కి నోచుకోక వర్షాకాలంలో వంతెనలపై ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోతున్నాయి. దీంతో ఆ గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. పలు ప్రభుత్వాలు మారుతున్న పట్టించుకునే నాధుడే కరువ ఇవ్వడంతో ప్రతి ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పరిస్థితి మర్రిపాడు మండలంలో చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే..

- వాగులు పొంగితే నిలుస్తున్న రాకపోకలు
- ప్రతి ఏటా ఇదేతంతు - ఇబ్బందుల్లో పలు గ్రామాల ప్రజలు
- ఏళ్ల తరబడి నుండి పట్టించుకోని ప్రభుత్వాలు

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

జిల్లా సరిహద్దు మండలమైన మర్రిపాడు మండలంలో పలు గ్రామాల వద్ద ఉన్న లోతట్టు వంతెనలతో ప్రతి ఏటా ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని సన్నువారు పల్లి వద్దనున్న వంతెన. ఈ వంతెన వద్దనున్న బొగ్గేరు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అటు పక్కన ఉన్న 20 గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండల పరిధిలోని సింగనపల్లి దగ్గర నుంచి కృష్ణాపురం, పెగళ్లపాడు, ఏపిలిగుంట, చిలకపాడు, అల్లంపాడు, ఖాదర్పూర్, ఇర్లపాడు, ఇసుకపల్లి, రాజులపాడు.. ఇంకా తదితర గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన మర్రిపాడుకు నిత్యవసరాల నిమిత్తం కానీ, ప్రభుత్వ కార్యాలయాలకు కానీ రావాల్సి ఉంది. ఈ తరుణంలో ఆ వంతెన వద్దనున్న బొగేరు ఉప్పొంగితే రాకపోకలు బంద్ అవుతున్నాయి. దీంతో ప్రతి ఏటా ఆ గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడంలేదు. అదే సమయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వారి ఇబ్బందులు ఇక చెప్పనక్కర్లేదు. ఏళ్ల తరబడి నుండి ఈ సమస్య ఉన్నప్పటికీ ఏ పాలకులు కానీ..

-మిగతా 2లో



# రికార్డు స్థాయిలో.. పొగాకు ధరలు

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :

- రూ.185 కోట్ల పొగాకు కొనుగోళ్లు
- డీసీపల్లిలో కొనసాగుతున్న పొగాకు వేలం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

పొగాకు ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్న తరుణంలో జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా ధరలు నమోదవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి నష్టాలను చవిచూసిన రైతులకు ప్రస్తుతం పలుకుతున్న ధరలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాయి. పక్క రాష్ట్రాల్లో సాగు తగ్గుముఖం పట్టినందువల్ల మన రాష్ట్రంలో అమాంతంగా పెరిగాయని పొగాకు బోర్డు రైతు సంఘం నాయకులు తెలుపుతున్నారు. అంతేకాకుండా లోగ్రేడ్ పొగాకు కూడా మంచి ధర లభించింది. దీంతోపాటుగా టాప్ లీఫ్ కూడా కిలో రూ.వంద నుంచి రూ.200 పలికింది. ఏది ఏమైనప్పటికీ 2023 -24 సంవత్సరానికి సంబంధించి పొగాకు ధరలు మంచి ధరలను చూశాయనే చెప్పవచ్చు.

## రూ.185 కోట్ల పొగాకు కొనుగోళ్లు..

జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో ప్రారంభం నుంచి ఇప్పటి వరకు రూ.185 కోట్ల కొనుగోళ్లు జరిగాయి. అయితే ఈ వేలం కేంద్రంలో కొనుగోళ్లు కొనసాగుతున్నప్పటికీ రైతులు 67,077 పొగాకు బేళ్లను తీసుకురాగా, వాటిలో 56,848 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాల వల్ల 8807 బేళ్లు వెను తిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నోసెల్-2849, నోబిడ్-4006, ఆర్ఆర్-34, సిఆర్-1907, బిఆర్ -11గా పరిగణించబడ్డాయి. వేలంలో 40 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 185,07,33,670 కోట్ల రూపాయలు హెచ్చించి

-మిగతా 2లో

# ఘనంగా మన్నవ విజయకుమారి ప్రథమ వర్ధంతి



## కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కావ్య

కావలి టీడీపీ సీనియర్ నాయకులు మనవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి ప్రథమ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై మన్నవ విజయకుమారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.

వివరాలు 02లో

# అడవిలా..అల్ట్రా మెగా థర్మల్ కేంద్రం భూములు

- 15 సంవత్సరాలుగా బీడుపడిన వైనం !
- ప్రభుత్వాలు మారుతున్నా.. పరిశ్రమల స్థాపన ఏది ?
- వీధిన పడ్డ రైతులు.. ఆదుకునే నాధుడు ఎవరు ?
- వ్యవసాయ ప్యాకేజీ అడుగుతున్నా.. పట్టించుకోని ప్రభుత్వాలు
- ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రచారంలో థర్మల్ కేంద్రం
- 2700 ఎకరాల భూములు బీడుపై అధికారులు ఏమంటారు..
- పరిశ్రమల నిర్మాణం కోసం కృష్ణపట్నం ఎదురుచూపు

ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

సూపర్ క్రిటికల్ అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ కేంద్రం భూములు అడవిల మారినాయి. సముద్ర తీర ప్రాంతం వెంబడి కృష్ణపట్నం వద్ద సరిగ్గా సుమారు పదిహేను సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు వేల మెగావాట్ల సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి స్వాధీనం చేసుకున్న సారవంతమైన భూములు నేడు కర్ర తుమ్మ చెట్ల తో నిండుకొని అడవిని తలపిస్తున్నాయి. అప్పటి ప్రభుత్వం ఎకరాకు 7 లక్షల 70 వేల రూపాయలు చెల్లింపులు చేయగా.. మెట్ట, మాగాణి భూములు సుమారు 2700 ఎకరాలను రైతుల నుండి తీసుకున్నారు. సన్న, చిన్న కారు రైతులు భూములను థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి భూములు ఇచ్చి త్యాగం చేశారు. మట్టిని నమ్ముకుని బతుకుతున్న రైతాంగానికి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆశ పెట్టింది. ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు వస్తాయని అప్పుడు యాజమాన్యం చెప్పడంతో సంతోషాన్ని చూపారు. తీరా సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రాజెక్ట్ నిర్మాణం లేదు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రాజెక్ట్ నిర్మాణం లేకపోవడం వల్ల పెద్ద అడవిలాగా ఈ భూములు తయారై విష సర్పాలకు నిలయంగా ఉన్నాయి.

## టీడీపీ ప్రభుత్వంలోనైనా పరిశ్రమలు వస్తాయా..!

నూతనంగా ఏర్పడిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం లోనైనా కృష్ణపట్నం అల్ట్రా మెగా థర్మల్ విద్యుత్ కేంద్రం భూముల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందా ! అనేది కృష్ణపట్నం గ్రామస్తులు చర్చించుకుంటున్నా రు. అప్పట్లో 16 వేల కోట్ల రూపాయలు పెట్టుబడితో ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని చెప్పిన కోస్టల్ ఆంధ్ర పవర్ లిమిటెడ్ కేవలం 1600 కోట్ల రూపాయలు



ఖర్చుపెట్టి చివరకు ఈ భూములను బీడు పెట్టింది. గత ప్రభుత్వం ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపన చేయలేకపోయింది. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం రైతులు టీడీపీ ప్రభుత్వంపై

-మిగతా 2లో

# బూడిద రవాణా వ్యాపారుల పాలిట శాపమా !



## బూడిద టిప్పర్లను అడ్డుకున్న వ్యాపారస్తులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ధర్మల్ కేంద్రాల నుండి బూడిద రవాణా చేస్తున్న టిప్పర్ల మూలంగా వచ్చే దుమ్ము, ధూళి వల్ల వ్యాపారాలు దెబ్బతిని శాపంగా మారామని ఆరోపణ చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని కొంత మంది వ్యాపారస్తులు బూడిద టిప్పర్లను నిలిపివేశారు. దీంతో మండల కేంద్రంలో గంటపాటు ఈ వాహనాలు నిలిచిపోవడం జరిగింది. జడ్పీ హైస్కూల్ సెంటర్ వద్ద నుండి చెరువు కట్టమీదగా భారీ వాహనాలు వెళ్లాలని ప్రభుత్వం సూచన చేసినప్పటికీ పట్టించుకోకుండా బస్టాండ్ సెంటర్ మీదుగా బూడిద రవాణా టిప్పర్లు రావడం చాలా బాధాకరమని వ్యాపారస్తులు అన్నారు. పారిశ్రామిక ప్రగతి ఎంత ముఖ్యమో.. తమ వ్యాపారం కూడా దృష్టిలో పెట్టుకోవాలని వ్యాపారస్తులు అన్నారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మునుకూరు విగ్రహావిష్కరణ చారిత్రాత్మకం : సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మునుసూరువారిపాలెం గ్రామ పంచాయతీలో స్వర్గీయ సీపీఎం నాయకులు, భూపోరాట యోధుడైన మునుకూరు సీతారామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగడం చారిత్రాత్మకమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో మునుకూరు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ నాయకత్వం ఘనంగా నిర్వహించింది. గ్రామాన్ని వేదిక ఈ కార్యక్రమం చేపట్టగా గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. పార్టీ, సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మాజీ జిల్లా కార్యదర్శి రాజగోపాల్, మండల పార్టీ సెక్రటరీ అంకయ్య చేశారు. మునుకూరు కుటుంబ సభ్యులు నిఖిల, రవికుమార్ రెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, కార్యకర్తలు విచ్చేశారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు చూసి సంతోషం వ్యక్తం చేశారు. పేదలకు వందల ఎకరాలు పంచిన మహనీయుడు మునుకూరు అని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘర్షణపై కేసు నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో ఓ అద్దె దుకాణం విషయమై జరిగిన ఘర్షణపై ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో షేక్ గాజుల అబ్దుల్‌బీ సోదరుడు అరాఫత్ సందానీ అనే వ్యక్తి వద్ద ఓ దుకాణాన్ని అద్దెకు తీసుకొని మూడేళ్లుగా నడుపుకుంటున్నాడు. ఇటీవల అరాఫత్ భార్యకు ఉద్యోగం రావడంతో దు కాణాన్ని అప్పుడప్పుడు తీస్తున్నాడు. అబీద్ అనే వ్యక్తి ఆరాఫత్ నిర్వహిస్తున్న దుకాణాన్ని తనకు ఇవ్వాలంటూ య జమాని సందానీని అడిగాడు. అతను ఖాళీ చేసిన తరువాత దుకాణాన్ని ఇస్తానని యజమాని తెలిపాడు. ఈ విషయంపై ఆబీద్, అబ్దుల్నేబీ మధ్య శనివారం రాత్రి వివాదం చోటుచేసుకొంది. అలాగే ఆదివారం మధ్యాహ్నం జాపర్ మొహిద్దీన్, అంజాద్లు అబ్దుల్నబీ, షర్పుద్దీన్ల నివాసాల వద్దకెళ్లి గొడవకు దిగారన్నారు. ఈ విషయంపై అబుల్నబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అబీద్, జాపర్ మొహిద్దీన్, అంజాద్, మరికొంతమందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వినాయక చవితి వేడుకల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో భగత్ సింగ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఉదయగిరి బ్రిడ్జి కూడలిలో నిర్వహించిన వినా యక చవితి వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ప్రజలకు ఎలాంటి అసౌ కర్యం జరగకుండా వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొట్లూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టవర్తి రమేష్ పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ఏడు రోజులపాటు అంగరంగ వైభవం గా జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు మధుబాబునాయుడు, దేవరకొండ శ్రీను, సిద్ధు, మనోహర్ యాదవ్, మధుసూదన్‌రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అడవిలా.. అల్ట్రా మెగా థర్మల్ కేంద్రం భూములు



(మొదటిపేజీ తరువాయి)

ఆశలు పెట్టుకుంటున్నారు. పారిశ్రామిక అభివృద్ధికి అనుభవం కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన పరిపాలనలో ఈ భూములకు మహర్దశ వస్తుందని కృష్ణపట్నం వాసులు నమ్ముతున్నారు. పారిశ్రామిక రంగంలో కృష్ణపట్నం కేంద్రంగా ఇప్పటికే అనేక పరిశ్రమలు స్థాపన జరిగింది. వేల ఎకరాల భూములు బీడు ఉండడంపై రైతులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రాజెక్టు ఇక్కడ నిర్మాణం జరిగితే విద్య ,వైద్యం, ఉపాధి రంగాలు మెరుగుపడతాయని ఆర్థిక అభివృద్ధి లభిస్తుందని జిల్లా వాసులు సంతోష పడుతున్నారు. చంద్రబాబు పరిపాలనలో కృష్ణపట్నంలో పరిశ్రమలు నిర్మాణం జరగాలని జనం కోరుకుంటున్నారు.

### వ్యవసాయ కూలీలకు ప్యాకేజీ ఇవ్వాలి :

పదిహేను సంవత్సరాలుగా వ్యవసాయం తో పాటు కూలి కోల్పోయిన వ్యవసాయ కూలీలకు ప్రభుత్వాలు ప్యాకేజీ రూపంలో కొంత నగదు చెల్లించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మికులు అంటున్నారు. రోజువారి వేతనాన్ని చెల్లించేవిదంగా సర్వే చేయాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 2 వేల మందికి పైబడి వ్యవసాయ కార్మికులు ఈ భూముల్లో పని చేసుకుని బతికేవారు. నేడు ఆ కార్మికులంతా వీధిన పడ్డారు. సంవత్సరానికి లక్ష రూపాయలు లెక్కించిన 15 సంవత్సరాలకు 15 లక్షల రూపాయలు ప్యాకేజీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కార్మికులకు కోరుతున్నారు. అదేవిధంగా వ్యవసాయం కోల్పోయిన రైతు కుటుంబాలకు కూడా పంట అంచనా వేసి పరిహారం ఇవ్వాల్సి ఉందని భూములు కోల్పోయిన రైతులు అంటున్నారు. ఏది ఏమైనా టీడీపీ ప్రభుత్వ పరిపాలనలో ఇక్కడ పరిశ్రమల నిర్మాణం జరగాలని ఆశిద్దాం..

## ఘనంగా మన్నవ విజయకుమారి ప్రథమ వర్ధంతి

### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నెల్లూరు జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర సతీమణి మన్నవ విజయ కుమారి దూరమై సంవత్సరం కావస్తున్న సందర్భంగా.. ఆదివారం జనతాపేటలోని నవాబు బిల్డింగు దగ్గర తన నివాసంలో ప్రథమ వర్ధంతి వేడుకలను ఘనంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. మొదటిగా మన్నవ విజయకుమారి చిత్రపటానికి కుటుంబ సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మన్నవ విజయకుమారి జ్ఞాపకార్థంగా పేద ప్రజలకు స్కాలర్‌షిప్‌ను స్థానిక ఎమ్మెల్యే ద్వారా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థంగా ఈ స్కాలర్‌షిప్‌ను పేద విద్యార్థులకు అందజేయడం ఎంతో అభినందనీయమని, అలాగే కావలి నియోజకవర్గం సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర కుటుంబ సభ్యులు ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం శుభసూచకమని వారు తెలిపారు. పార్టీకి సీనియర్ నాయకులుగా ఎన్నో సేవలు అందించిన మన్నవ రవిచంద్ర అందించారని తెలిపారు. కార్యక్రమంలో మన్నవ కుటుంబ సభ్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ అలేఖ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, నాయకులు, కార్యకర్తలు, ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## హై-లెవెల్‌కు నోచుకోని వంతెనలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారి కానీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇదే తరుణంలో పడమటి నాయుడు పల్లి, చుంచులూరు వద్దనున్న వంతెనల వద్ద కూడా ఇదే పరిస్థితి. కుంటనీళ్లపాడు-అనంతపురం మధ్య ప్రవహి స్తున్న కేతామన్నేరు వాగు ఉప్పొంగితే.. ఆయా గ్రామాలకు కూడా రాకపోకలు నిలిచిపోతున్నాయి. అలాగే మండల పరిధిలోని చినమాచునూరు పంచాయతీ ఉదయగిరి-నెల్లూరు వెళ్లే రహదారిలో నిర్ధనంపాడు వద్ద కూడా వంతెన వద్ద తిప్పలు తప్పడం లేదు. ఇకపోతే తిక్కవరం నుంచి పల్లవోలుకు వెళ్లే రహదారిలో ఇదే పరిస్థితి. ఇలా మండలంలోని పలు గ్రామాల వద్ద వంతెనలో హైలెవెల్‌కు నోచుకోకపోవడంతో వర్షాకాలంలో ఆ గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకుని ఆ వంతెనలను హై లెవెల్‌కు పెంచాల్సిందిగా ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రికార్డు స్థాయిలో పొగాకు ధరలు

(మొదటి పేజీ తరువాయి)

71,49,776 లక్షల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర రూ.358లు పలుకగా కనిష్ట పొగాకు ధర రూ.66లు పలికి సరాసరి మొత్తం మీద రూ.258.85లుగా నమోదైంది.

### శనివారం నాటి పొగాకు ధరలు :

మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు శనివారం రైతులు 882 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 204 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 136 బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్-36, నోబిడ్-91, సిఆర్-8, బీఆర్-1గా పరిగణించబడ్డాయి. వేలంలో 14 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 2,57,90,508 కోట్ల రూపాయలు హెచ్చించి 88,337 వేల కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర రూ.358లు పలుకగా కనిష్ట పొగాకు ధర రూ. 204 లు పలికి సరాసరి మొత్తం మీద రూ. 291.95లుగా నమోదైంది.

# జనసేన పార్టీ జిల్లా లీగల్ సెల్ కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు జెడ్పీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక రమేష్ రెడ్డి నగర్ ప్రాంతంలో నూతనంగా ప్రారంభించబడిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా లీగల్ సెల్ కార్యాలయ సేవలను పార్టీ వర్గీయులందరూ సద్వినియోగం చేసుకోవాలని పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు చదలవాడ రమేష్ పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించబడిన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జనసేన పార్టీ జన సైనికులు, వీర మహిళలతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ వివిధ లీగల్ సెల్ సలహాలు సంప్రదింపులకై కార్యాలయ సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఎటువంటి లీగల్ సమస్యనైనా సమయపాలనతో పని లేకుండా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు నిరంతరం సేవలందిస్తానని ఈ సందర్భంగా భరోసా కల్పించారు. నెల్లూరు ఆర్టీసీ డిపోకి అతి సమీపంలోనూ, రమేష్ రెడ్డి నగర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయబడిన జిల్లా లీగల్ సెల్ కార్యాలయం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనుకోని ఆపత్కాల, విపత్కర పరిస్థితులలోను, పోలీస్ తదితర అత్యవసర సమయాలలో తనవంతు లీగల్ సేవలు అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, సహాయ సహకారాలతో జిల్లా లీగల్ సెల్ సేవలను మరింత విస్తృతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని 10 నియోజకవర్గాలోనూ త్వరలో లీగల్ సెల్ కార్యాలయాలను ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సురేష్ నాయుడు, చాన్వాజ్, షఫీ వంశీలతోపాటు షరీఫ్ ఖాదర్ వలీ, అబ్దుల్, ఖాదర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల కోసం రేకుల షెడ్డు ఏర్పాటు - మానవత్వం చాటుకున్న సోమశిల ఎస్ఐ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అటవీ ఆవులు, ఇతర మూగజీవాల సౌకర్యార్థం రేకుల షెడ్డును ఏర్పాటు చేసి సోమశిల ఎస్ఐ వి.సుబ్బారావు మానవత్వం చాటారు. దాహార్తి కోసం, దానా కోసం అలమటిస్తున్న మూగజీవాల పరిస్థితులను గమనించిన ఎస్ఐ వ్యయ ప్రయాసలకోర్చి సొంత నిధులతో షెడ్డు నిర్మించారు. నీటి తొట్టెలను, గడ్డిని నిలువ చేసే విధంగా షెడ్డును ఏర్పాటు చేస్తున్నారు. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలతో, స్వలాభం ధనాపేక్షతో నిండి ఉన్న ప్రస్తుత సమాజంలో మూగజీవాల పట్ల ప్రేమను కనపరుస్తూ చేపడుతున్న ఈ నిర్మాణంపై గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## గుడిపల్లిపాడులో నూతన విగ్రహ ప్రతిష్ట

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని గుడిపల్లిపాడు ఎస్ఎల్వి రాయల్ ఎస్టేట్‌లో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఈనెల 14 నుండి 19వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహ కులు తెలిపారు. 14న మహా సంకల్పం, పుణ్యాహవాచనంతో మొదలు 15, 16, 17 తేదీల్లో విశేష పూజలు, హోమాలు గ్రామోత్సవం, 18న శిఖర యంత్ర విగ్రహ ప్రతిష్ట కళ్యాణ ఉత్సవం, 19న రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా వేంపల్లిలోని మధు రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న పలువురు నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాయుడుపేట పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త పెసల కిషోర్ బాబు శోభారాణి దంపతుల కుమారుడు కళ్యాణ్, కడప జిల్లా వేంపల్లికి చెందిన పబ్బత్తి సురేష్ లక్ష్మి దంపతుల కుమార్తె సాయి తేజస్వినిల వివాహం ఆదివారం వేంపల్లిలోని మధు రెడ్డి కన్వెన్షన్ హాల్లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు నానబాల సుబ్బారావు, బిరదవాడ నారాయణ, మల్లాం రవికుమార్, తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్, నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తులాబందు సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు గూడూరు కిరణ్ కుమార్, నాయుడుపేట రోటరీ క్లబ్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 20 టీఎంసీలకు చేరువలో నీటిమట్టం

### జలాశయానికి పెరుగుతున్న వరద

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయానికి వరద తాకిడి క్రమక్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కృష్ణా జలాలు వివిధ రిజర్వాయర్లను నింపుకుంటూ సోమశిల దిశగా వడివడిగా కొనసాగుతున్నాయి. ఆగస్టు 2వ తేదీన 2700 క్యూసిక్కుల వరద తాకిడి ఐదువేల నుంచి 12వేల క్యూసెక్కులకు చేరింది. ఈ నేపథ్యంలో కేవలం పది రోజుల్లో 7 టీఎంసీలు మీరు వచ్చి చేరినట్లు అయింది. ఆదివారం సాయంత్రానికి నీటి నిల్వ 9.4 టీఎంసీల నుండి 16.75 టీఎంసీలకు చేరింది. మరింతగా వరద నీరు సోమశిల దిశగా వస్తున్న నేపథ్యంలో పరిస్థితి ఇలాగే కొనసాగితే.. మరో మూడు రోజుల్లో జలాశయంలో నీటి నిల్వ 20 టీఎంసీలకు చేరుకోనుంది. జలాశయానికి వరదలు సాధారణంగా అక్టోబర్ మాసంలో ప్రారంభమవుతాయి. అయితే నైరుతి రుతుపవనాల ప్రభావంతో ప్రాజెక్టు లోతట్టిన భారీ వర్షాలు చోటు చేసుకున్న నేపథ్యంలో కృష్ణా జలాల రాక ముందస్తుగా ఉండటం గమనార్హం. సోమశిలకు మరింతగా వరద నీరు వచ్చే అవకాశాలు ఉంటున్న పరిస్థితితో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమవుతున్నారు. పెన్నాడెల్టాకు నీటి విడుదలను తగ్గించి జలాశయంలో నీటి నిల్వను పెంచుకునే యోచనలో ఉన్నారు. ప్రస్తుత ఆశాజనక పరిస్థితులతో జిల్లా రైతాంగం లోనూ ఆనందం భవిష్యత్తు సాగుపై భరోసాను ఇచ్చింది.



## యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ చెన్నయ్య



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరానికి చెందిన 30 సంవత్సరాలు వయసుగల ఒక యువకుడు ఇంట్లో వాళ్ళ నాన్న మందలించాడని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలని రైల్వే ప్లాట్‌ఫామ్‌పై పడుకొని ఉన్న యువకుడిని నార్త్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న పి.చెన్నయ్య (పీసీ నెంబర్ 205) రోజువారి విధులలో భాగంగా పెన్నా సౌత్ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తిస్తూ రైలు పట్టాలపై పడుకున్న యువకుడిని గమనించారు. వెంటనే వెళ్లి ఆ యువకుడిని కాపాడి తమ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగించాడు. ఇది గమనించిన స్థానికులు వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ చెన్నయ్యను అభినందించారు.

## పేకాట స్థావరంపై దాడి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మరుపూరు గ్రామంలో చెరువుకట్ట వద్ద ఆదివారం సాయంత్రం పేకాట స్థావరంపై పొదలకూరు సీఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణ దాడి చేసి 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద 10,120 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో గంగమ్మకు పొంగళ్లు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గంగమ్మ కొలుపు మహోత్సవంలో భాగంగా మూడో రోజు ఆదివారం ఆలయంలో భక్తులు పొంగళ్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక బుట్టలతో మేళతాలాలు, మంగళ వాయిద్యాలతో గ్రామస్థులు వారి వారి ఇంటి నుంచి ఊరేగింపుగా పొదలకూరులోని అమ్మవారి సన్నిధికి చేరుకుని నైవేద్యాలను సమర్పించారు. పెద్దగొల్ల మద్దిరిళ్ళ నరసింహులు యాదవ్, యరగర్ల జయ రామయ్య, కుమార్, వేమయ్య మాట్లాడుతూ.. కొలుపు మహోత్సవంలో చివరి రోజున ప్రతి ఏటా ఈ గ్రామ పొంగళ్ళు పెడుతున్నట్లు తెలిపారు. సకాలంలో వానలు కురిసి, గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ పాడి పంటలు సుఖ సంతోషాలతో వర్ధిలాలని ప్రతి సంవత్సరం అమ్మవారికి పొంగళ్ళు పెడుతున్నట్లు వారు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.


## హర్ ఘర్ తిరంగా.. అమ్మ కోసం ఓ చెట్లు




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బీజేపీ ఎస్సీ మోర్చా కోస్టల్ జోనల్ సమావేశం ఆదివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరై మాట్లాడారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా', 'అమ్మకోసం ఒక చెట్టు' కార్యక్రమాలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఎస్సీ మోర్చా మండల, జిల్లా కమిటీలు పూర్తి నిర్మాణం చేయాలని, రాబోయే రోజుల్లో ఎస్సీ మోర్చాని బలమైన శక్తిగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్, నెల్లూరు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పరుసు మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి పేముల మోజెస్, జోనల్ ఇంచార్జీ అనీల్, బెదపూడి వెంకటేశ్వరరావు, చెన్నయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞశాలి సాబ్జాన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సాంఘిక నాటకాల రచయితగా, రంగస్థలంపై కళాకారుడుగా, నిజజీవితంలో పోస్ట్‌మ్యాన్‌గా వ్యవహరించడంతోపాటు మేకప్‌మెన్‌గా కూడా వ్యవహరిస్తుంటారు. అయితే



సాంఘిక నాటికలో పోలీసు పాత్రలో సాబ్జాన్

ఆయన పోస్ట్‌మ్యాన్‌గా కొంతకాలం క్రితం రిటైర్డ్ అయ్యాక ఎక్కువ ప్రాధాన్యత మేకప్‌కు ఇస్తున్నారు. ఆయనలోని అద్వితీయ ప్రతిభను అందరూ కొనియాడుతుంటారు. ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన కిర్మాని సాబ్జాన్ ప్రస్తుతం

## పోస్ట్‌మ్యాన్‌గా బై.. మేకప్‌మెన్‌గా సై..

ఆత్మకూరులో నివాసం ఉంటున్నారు. ఆయన పోస్ట్‌మెన్‌గా ఉద్యోగం చేస్తుండగా విధుల నిర్వహణ పట్ల అత్యంత అంకిత భావంతో ఉండడంతోపాటు ఉద్యోగుల యూనియన్ నాయకుడుగా కూడా వ్యవహరించి మన్ననలు పొందారు. ఆయన ఉద్యోగ విరమణగావించినా కళామతల్లికి సేవలందిస్తూనే ఉన్నారు. 29సంవత్సరాల క్రితం కళలపట్ల ఆసక్తితో సాబ్జాన్ తన స్నేహితులతో కలిసి వివిధ సాంఘిక నాటకాల ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండే సాబ్జాన్ కరటంపాడులో యువతను ఉత్తేజపరిచి ప్రోత్సహించి ఒక కళాసంస్థను ఏర్పాటు చేశారు. ఆయన స్వతహాగా నటించడంతోపాటు పలు సాంఘిన నాటకాలను రచించారు. ఆయన రచించిన నిండు హృదయాలు, కక్ష, కలియుగసావిత్రి, మావూళ్ళో మహానటుడు, అల్లరిబడి నాటకాల్లో విలన్, యమధర్మరాజు, డైరెక్టర్, పంతులు పాత్రలను పోషించి అందరినీ అలరింపజేశారు. తన నటనాచాతుర్యంతో అందరిచేతా శెహభాష్ అన్పించుకున్నాడు. 1983ల కులగోత్రాలు నాటికలో పి.కె. లాస్ అనే విలన్ పాత్రవేసి నాటినుండి ఆయనపేరు లాస్‌గా పిలువబడింది.

పోస్టల్‌శాఖ నిర్వహించిన కార్యక్రమంలో చాణక్యశపథం పాత్రపోషించి అవార్డు కూడా ఆయన పొందాడు. రంగస్థలంపై బాలనాగమ్మ నాటకంలో మాయలఫకీర్, చాకలితిప్పడు పాత్రలద్వారా ప్రేక్షకుల ఆదరణ పొందాడు. వృత్తిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వందకుపైగా ప్రదర్శనలిచ్చి అనేక కళాసంస్థల మన్ననలు, సన్మానాలు పొందారు. తన మిత్రుడు ప్రముఖ రంగస్థల నటుడు, మేకప్‌మెన్, రిటైర్డ్ హైస్కూల్ ఉపాధ్యాయుడు పి.చాంద్ బాషా సహకారంతో సాబ్జాన్ మేకప్‌లో తర్ఫీదు పొందారు. రంగస్థల పాత్రలకు,



రంగస్థలంపై యమధర్మరాజుగా సాబ్జాన్



నిజజీవితంలో పోస్ట్‌మ్యాన్‌గా వ్యవహరించిన సాబ్జాన్

పాఠశాలల్లో వారిషకోత్సవాల్లో వివిద సాంస్కృతిక ప్రదర్శనలకు ఆయన మేకప్ సమకూరుస్తుంటారు. రచయితగా, ఇంద్రజాలకుడుగా, మేకప్‌మెన్‌గా, కళాకారుడుగా, పోస్ట్‌మెన్‌గా అన్ని పాత్రలకు న్యాయం చేసి అందరి మన్ననలు పొందాడు. ఆయన ప్రదర్శనలు సమాజానికి సందేశాత్మకంగా ఉంటాయి. తన కళాభిలాషతో కళాకారుడుగా కళామతల్లిసేవ చేస్తూ కళారూపాల ద్వారా వినోదం, సందేశం అందించాలన్నదే తన లక్ష్యమని సాబ్జాన్ చెబుతుంటారు. ఆయన నేటికి పలువురికి మేకప్ అందిస్తూ కళామతల్లిసేవలో కొనసాగుతూ రాణిస్తున్నారు.



కళ్ళు నాటికలో అంధుడిపాత్రలో సాబ్జాన్

---

### యువతలో జాతీయతను పెంచేందుకే..

# హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

**బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** యువతలో జాతీయతను పెంపొందించే లక్ష్యంగా, ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురు వేసేలా **'హర్ ఘర్ తీరంగా'** కార్యక్రమంలో భాగంగా త్రివర్ణ జండాలతో జలదంకి గ్రామంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. 200 ఏళ్ల బ్రిటిష్ పరిపాలనలో భారతీయుల్ని అనేకమందిని కోల్పోయామని వారందరూ సొంత లాభం చూసుకోకుండా బానిస సంకెళ్లు తెంచుకోవాలని, మన దేశ సంస్కృతిని, జాతిని కాపాడాలని దేశం కోసం ప్రాణాలర్పించారని తెలిపారు. వాళ్లు పెట్టిన భిక్షే ఈరోజు మనందరం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు. 24 ఏళ్లకే చంద్రశేఖర్ ఆజాద్ స్వతంత్ర పోరాటంలో ఈ దేశం కోసం అమరుడయ్యాడని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు జాతీయతను పెంపొందించుకోవాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామని అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలుపుతూ ప్రతి ఒక్క ఇంటి మీద జాతీయ జెండా మూడు రోజులు పాటు ఎగురువేయాలని కోరారు. మనిషి కంటే దేశం గొప్పదని ఎంతోమంది ప్రాణ త్యాగాల వలన ఈరోజు



స్వేచ్ఛగా మనం బతుకుతున్నామని ఆన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి మీద జెండా ఎగురువేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా డ్రైనేజీ సెల్ కన్వీనర్ చల్లా హనుమారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కంచర్ల శరత్ బాబు, మండల ప్రధాన కార్యదర్శిలు ముడి కిషోర్ రెడ్డి, వంటేరు రాకేష్, బిజెపి నాయకులు వంగవరపు మధుసూదన్ రెడ్డి, యువమోర్చా నాయకులు ఆతిన చైతన్యకుమార్ యాదవ్, కమతం బాలకోటయ్య యాదవ్, కుట్టు బోయిన ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ యాదవ్, శనివరపు ప్రవీణ్ కుమార్, వెలమూరి శివ కుమార్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాతిన వెంకటరావు. యువ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సాయి శుభాష్, టిడిపి మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి టిడిపి నాయకులు కురపాటి మాలకొండ రెడ్డి, జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మారుబోయిన సుందరయ్య, మండల టిడిపి యువత అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి, ఐ-టిడిపి అధ్యక్షుడు యోగురి రఘు, ఉదయగిరి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి సుధీర్ కుమార్, టిడిపి నాయకులు మారుబోయిన నారాయణ యాదవ్, జనసేన నాయకులు తెలప్రోలు రమేష్ కుమార్,మాధవ్ రావు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



---

### 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు

# ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపిక




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో జరుగు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నుంచి ఇద్దరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికైనట్లు సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర అల్లం తెలియజేశారు. ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉపకులపతి ఇన్‌చార్జ్ ఆచార్య ఎస్.విజయభాస్కరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ విద్యార్థులలో మనోవికాసాన్ని, నాయకత్వపు లక్షణాల్ని పెంపొందించడానికి ఒక మంచి ప్లాట్‌ఫామ్‌గా ఉపయోగపడుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక అవ్వగా వారిలో ఇద్దరు విశ్వవిద్యాలయం నుంచి ఉండటం ఆనందం వ్యక్తపరిచారు. భారత ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా స్వాతంత్ర వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కల్పించడం సంతోషిదాయకమన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కలిగి ఉన్న ప్రతి కళాశాల విద్యార్థులను ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజాభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ జిల్లా, విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను రాష్ట్ర, దేశస్థాయిలో నిలబెట్టాలని కోరారు. ఎంపికైన విఎస్‌యూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యుగంధర్ రెడ్డి, ఇండ్ల లవకుమార్ రెడ్లను రిజిస్ట్రార్, డా. కే.సునీత కుమారి, ప్రిన్సిపాల్ ఆచార్య విహెచ్ విజయ, సమన్వయ కర్త డా. ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డా. కే.విద్యా ప్రభాకర్, డా. బివి సుబ్బారెడ్డి, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# ప్రజాప్రయోజనం కోసం ప్రాణత్యాగం చేసిన వీరనారి గొల్లభామ


అనంతసాగరం చెరువుకట్టపై గొల్లభామ రాతి విగ్రహం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సీమ ప్రాచీనకాలం నుండి చరిత్ర ప్రసిద్ధినొందినదిగా పేరుగాంచగా ఇక్కడ అనేక ప్రాధాన్యతాంశాలు, మహిమాన్వితాలు బోలెడు ఉన్నట్లుగా కథలు,కథలుగా చెబుతుంటారు. పురాతనంలో చారిత్ర్యాత్మక ప్రసిద్దినొందిన ఆత్మకూరు సీమలో ఎన్నో అవశేషాలు, ప్రాచీన చరిత్రలు, అలనాటి విశేషాలు, వింతలు, విడ్డూరాలు ఉండగా ప్రజలసంక్షేమం ధ్యేయంగా తన ప్రాణాలనే తృణప్రాయంగా విడిచిపెట్టిన వీరనారి ఉదంతం కూడా ఇక్కడ చోటుచేసుకోవడం విశేషం. ప్రజల ప్రయోజనం ప్రధానం అని భావించి తన ప్రాణాలనే అర్పించిన వీరనారి గొల్లభామ చరిత్రపుటల్లో నిలిచిపోయింది. ఆత్మకూరు ప్రాంతంలోనే కాకుండా జిల్లాలోనే పెద్ద చెరువుల్లో ఒకటిగా ఉండే అనంతసాగరం చెరువుకట్టపై శిలావిగ్రహంగా దర్శనమిచ్చే గొల్లభామ త్యాగనిరతి అనితరసాధ్యమని ఇప్పటికీ చెప్పుకుంటుంటారు. విజయనగర రాజుల్లో ప్రముఖుడ్కైన శ్రీకృష్ణదేవరాయల ఆధ్వర్యంలో మహామంత్రి తిమ్మరుసు చే నిర్మింపబడిన అనంతసాగరం చెరువుకట్ట నిర్మాణ సమయంలో గండి పూడ్చేందుకు ఆత్మార్పణం చేసిని గొల్లభామ వీరవనితగా కట్టపైనే విగ్రహంగా ఏర్పాటు చేయబడి నేటికీ పూజలు గావిస్తున్నారు. క్రీ.శ 1520సంవత్సరంలో అనంతసాగరం చెరువును నిర్మించే సమయంలో సంఘటిల్లిన ఆత్మత్యాగ గాథ ఇది.

చెరువు కట్ట నిర్మిస్తుండగా ఒకచోట గండి పడిరదని, దాన్ని పూడ్చుడానికి అలవికాని పరిస్థితిలో తనకు మానవబలి కావాలన్న ఆశరీర వాణి పలికినట్లుగా పెద్దలు చెబుతుంటారు. ఆసమయంలో అనంత సాగరంకు చెందిన యాదవాంగన (గొల్లభామ) ధైర్యంగా వచ్చి ఆగండిలో నిలబడగా వరదప్రవాహం నిలిచిపోయిందని, గొల్లభామ అసువులుబాసి ప్రాణత్యాగిగా నిలిచిందని పెద్దలు చెబుతుంటారు. ప్రజాశ్రేయస్సే పరమావధిగా బావించిన శ్రీకృష్ణదేవరాయల మంత్రి తిమ్మరుసు ప్రజాసౌకర్యార్థం చెరువులను, బావులను నిర్మించారని, అనంతసాగరం ప్రాంతంలో వెలిగొండలులో పుట్టి పెన్నానదిలో కలిసే కేతామన్నేరులో నీటిని సద్వినియోగం చేసి ప్రజలను ఆదుకోవాలనే తలంపుతో చెరువుకట్ట నిర్మాణానికి శాలివాహనశకం 1442 విక్రమసంవత్సర జ్యేష్ట పౌర్ణమి (31.5.1520) నాడు నాంది పలుకగా కృష్ణదేవరాయల కార్యకర్త రాయసం కొండము రసయ్య తమ తల్లిదండ్రులు శాంకాయమ్మ, తిమ్మరుసుగార్ల పుణ్యం కోసం తటాకం నిర్మించెనని, నేటికీ ఉన్న శాసనాల ద్వారా తెలుస్తోంది. సైనికులు సోమరులుగా ఉండడం ఇష్టంలేక వారిని, ఏనుగులను ఉపయోగించి తటాకం నిర్మించారని కూడా చెబుతుంటారు. నాడు తటాకంకు పడిన గండిని పూడ్చేందుకు ఎంతగా యత్నించినా అలివికాని సమయంలో ఆకాశ వాణి పలుకులు మేరకు ఆత్మబలిదానం గావించిన యాదవాంగన జ్ఞాపకార్థం చెరువుకట్టపై అనాడే గొట్టభామ శిలువను విగ్రహంగా అమర్చారని చెబుతుంటారు. కాగా ఇంతటి ప్రాధాన్యత కలిగిన గొల్లభామ విగ్రహం అడుగున గుప్తనిధులుంటాయని భావించిన కొందరు 2003వసంవత్సరం ఆగస్టులో అర్ధరాత్రి ప్రొక్లెయిన్‌తో పెకలింపుకు పూనుకొనగా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే వెళ్ళడంతో దుండగులు పారిపోగా ప్రొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే నేలకొరిగిన గొల్లభామ విగ్రహాన్ని వెంటనే ప్రతిష్టించకుంటే అనర్ధమని అందరూ ఆందోళన చెందసాగగా స్పందించిన అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే బల్లినేని కృష్ణయ్యనాయుడు భూరివిరాళం అందజేయగా 2003నవంబరులో విగ్రహాన్ని పున:ప్రతిష్టించారు. బల్లినేని కృష్ణయ్యనాయుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, అప్పటి అనంతసాగరం జెడ్పిటిసి మెంబర్ బుట్టి వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి బుట్టి లీలావతమ్మ, సాగునీటిసంఘ అధ్యక్షుడు చిలకా సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో విగ్రహ పున:ప్రతిష్ట జరగ్గా నాటినుండి తరచూ గొల్లభామ విగ్రహం వద్ద పూజలు సాగిస్తుంటారు. ఈప్రాంత యాదవులు తమ కోర్కెలు ఫలించేందుకు గొల్లభామ విగ్రహం వద్ద పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటుంటారు.

# అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు చేనేత కార్మికులు

- మౌళికవసతులు కరువు
- అధునాతన మగ్గాల యోచన మృగ్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలు గడిచిపోతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ఆత్మకూరు ప్రాంతంలో చేనేత కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని పలువురు కార్మికులు ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం మగ్గాలున్నవారికి ఏదో ఆర్థిక తాత్కాలిక సాయమందిస్తున్నారే తప్ప తమ వృత్తిని అభివృద్ధి పరిచేలా నేటి ఆధునాతన విధానంలో చేనేత సాగించేలా మరమగ్గాలను సమకూర్చే యోచనే ఏ ప్రభుత్వం చేయడం లేదని వారు వాపోతున్నారు. ఆత్మకూరు తాలూకాల ఆత్మకూరు, సంగం, పొంగూరు, పోలిరెడ్డిపల్లి, యర్రబల్లి, సంగం, హసనాపురం, ఏఎస్‌పేట, గండువారిపల్లి, కావలియడవల్లి, జమ్మవరం, దూబగుంట, జువ్వలగుంటపల్లి, చందలూరుపాడు తదితర గ్రామాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. అయితే అయితే గతంలోలాగా వారు చేనేత వృత్తి సాగిస్తే గిట్టుబాటు ధర లబించడం లేదు. దాంతో చాలామంది వృత్తికి దూరమవుతున్నారు, కాని ఇతర వృత్తుల్లో సాగలేక చాలామంది ఇబ్బందిపడుతున్నారు. వారిలో మగ్గాలున్నవారికి ప్రభుత్వం తాత్కాలిక ఆర్థిక సాయమందించినా ఫలితం లేదని, శాశ్వత ప్రాతిపదికన తాము వృత్తిని సాగించాలంటే తమకు కొంత శిక్షణనిచ్చి ఆధునిక మరమగ్గాలను ప్రభుత్వం సమకూర్చితే తాము వృత్తిద్వారా జీవనోపాధి పొందగలమని, గతంంలోలాగా బ్రతుకు సాగించగలమని చెబుతున్నారు. 1975వరకు తమ చేనేత వృత్తి బాగుండేదని, అనంతరం క్రమీణా గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడిరదని, తమకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కూడా కల్పించలేదని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ వాసులు చెబుతున్నారు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరిగినా ఆ గిరాకికి తగ్గట్లుగా తాము అధునాతనరీతిలో నేతనేసే పరిస్థితి లేదని, నాటు మగ్గాలపై సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ఆత్మకూరు వీవర్స్ కాలనీలో పాతికేళ్ళ క్రితం 50కుటుంబాల వాఇరం ప్రభ్వుం అప్పట్లో మంజూరుచేసిన చిన్నపాటి గృహాలు నిర్మించుకున్నామని, కుటుంబాల సంఖ్య 70కు పెరిగినా ప్రభుత్వం నుండి తగిన ఆదరణ లబించలేదని, తమకు పాఠశాల లేదని, అంతర్గత రహదారులు, సైడుకాలువలు లేవని, కాలనీలో ఆక్రమణలు పెరిగిపోయాయయని, తమ వృత్తి గిట్టిబాటు కాక కొందరు వలసవెళ్ళారని చెబుతున్నారు. మగ్గాలున్న వారికి ప్రభుత్వం 24వేల రూపాయలవంతున సాయమందించిందని, కానీ శాశ్వత ప్రాతిపదికన మరమగ్గాలు మంజూరు చేయాల్సిన అవసరం అనివార్యమని వారు పేర్కొన్నారు. గతంలో నెల్లూరుపాళెం పంచాయతీలో ఉన్న తమ ఓట్లు మాత్రం ఆత్మకూరు పంచాయతీలో ఉండడంతో అభివృద్ధికి నోచుకోలేదని, అయితే మున్సిపల్ పరిధిలో చేర్చినా తగిన మౌళికవసతులు కల్పించడం లేదని, గృహాలకు మరమ్మత్తులు లేదా కొత్తగా ఇళ్ళు మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు చెబుతున్నారు. తమ కాలనీ నుండి రోడ్డు వెంబడి చిన్నారులు ఆత్మకూరు పట్టణంలోకి బడికి వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని, తమ కాలనీలోనే ఒక స్కూలు ఏర్పాటు చేయాలన్న తమ కోరిక కంఠశోషగానే మిగిలిందని వారు పేర్కొన్నారు. పవర్‌లూమ్స్ (విద్యుత్ మగ్గాలు) మంజూరుకు అనేక దపాలు విన్నపాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదని కూడా వారు ఆవేదనతో చెబుతున్నారు. పాతికేళ్ళకు ముందు నిర్మించిన చిన్నపాటి కాలనీ గృహాలు శిథిలం కాగా వాటి మరమ్మత్తులకు సాయమందించాలని ప్రభుత్వాలకు విన్నపాలు చేసినా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. తమ చేతివృత్తికి ఆధునికత కల్పిస్తే తమ జీవనశ్కైలిమారుతుందని, తగిన ఉపాధి లభిస్తుందని వారు చెబుతున్నారు. పాతికేళ్ళక్రితం ఇచ్చిన గృహాల స్థానే కొత్తగా పక్కాగృహాలు మంజూరు చేయాలని కూడా వారు కోరుతున్నారు. పవర్‌మగ్గాలపై నేతనేసే శిక్షణా కార్యక్రమం తమ కాలనీలోనే ఏర్పాటు చేసి శిక్షణానంతరం సబ్సిడితో పవర్‌లూమ్స్‌ను మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నెల్లూరు, వెంకటగిరిలాగా ఆత్మకూరు ప్రాంతంలో కూడా చేనేత వృత్తిని అభివృద్ధిచేసి తాము జీవనోపాధిపొందేలా ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరి ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## ఏఎస్‌పేట క్రాస్‌రోడ్ వద్ద షెల్టరు నిర్మించాలి


జాతీయరహదారిపై ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు సెంటర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారిపై ఆత్మకూరు సమీపంలోని ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద ఒక బస్‌షెల్టరు నిర్మించాలని జనాలు పదేపదే కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఏఎస్‌పేటలో శ్రీశ్రీశ్రీ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ దర్గా ఉండడంతో ప్రముఖ యాత్రా కేంద్రంగా ఉంటూ ప్రతి శుక్రవారం వందలాదిగా ఏడాదికొకదపా జరిగే గంధమహొత్సవం సందర్భంగా లక్షలాది మంది ప్రయాణీకులు విచ్చేస్తుంటారు. అదీగాక మండల కేంద్రం కావడంతో గ్రామాల నుండి పలువురు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అది కూడలి కావడంతో బస్సులు మారే ప్రయాణీకులు అక్కడ వేచి ఉండేందుకు బస్‌షెల్టరు అత్యంతావశ్యకం కాగా పదేపదే ప్రయాణీకులు కోరుతూనే ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన, మండలకేంద్రమైన ఏఎస్‌పేటకు రాకపోకలు సాగించే ప్రయాణీకుల కోసం ఒక బస్‌షెల్టరు నిర్మించేందుకు ప్రాధాన్యతాక్రమంలో సంబంధిత అధికారులు స్పందించాలని, చర్యలు తీసుకోవాలని వివిద ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు కోరుకుంటున్నారు.

## బాలాజీ నగర్ సీఐగా సాంబశివరావు బాధ్యతలు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బాలాజీ నగర్ సిఐగా సాంబశివరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సిసిఎస్ సీఐగా పనిచేస్తున్న ఆయన ఇటీవల గుంటూరు రేంజ్ పరిధిలో జరిగిన సిఐల బదిలీల్లో భాగంగా బాలాజీ నగర్ సిఐగా నియమితులయ్యారు. సాంబశివరావు నగరంలోని నవాబు పేట, తోటపల్లి గూడూరు, తిరుపతి జిల్లా ఓజిలి పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేశారు. సందర్భంగా సీఐ సాంబశివరావు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలను పాటించాలన్నారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సీఐ హెచ్చరించారు. సీఐకు పలువురు అభినందనలు తెలిపారు.

**అవకాశాలను అందిపుచ్చుకోండి..**

## ప్రతిభా పారవాలతో ఉజ్వలంగా జీవించండి

- టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డైరెక్టర్ శ్రీధర్ బాబు

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తుతో ప్రతి పారవాలతో ఉజ్వలమైన జీవితాన్ని అనుభవించాలని ప్రభాకర్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని పుర మందిరంలో జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం గౌడ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు అభినందన సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సేవా సమితి ట్రస్టు విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహానికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ కార్య నిర్వాహ అధ్యక్షులు కోసుడు రాజశేఖర్ గౌడ్ పెంపులూరు నాగూర్ మస్తానయ్య తిరగబత్తిన శ్రీనివాసరావు అన్నం సుబ్రహ్మణ్యం గౌడ్, రావుల దశరథమయ్య గౌడ్, డాక్టర్ పడవ కృష్ణమూర్తి రావుల లావణ్య గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థికి 5000 నగదు పుస్తకాలు పెన్ను ప్రశంసా పత్రం జ్ఞాపకం ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాపులకు రిజర్వేషన్ అందని ద్రాక్షేనా !

- కోర్టు వాయిదాతో ఆశలపై నీరేనా
- నూతన ప్రభుత్వంలో ఆశలు తీరేనా
- రాష్ట్రంలో 21.15శాతం కాపు జనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో 21.15శాతం మంది జనాభాగా ఉన్నామని చెబుతున్న కాపులు నాలుగు దశాబ్దాలుగా తమను బిసిల జాబితాలో చేర్చాలన్న ఉద్యమాలు ఉవ్వెత్తున నిర్వహించగా అందరూ హామీలిచ్చారే తప్ప అమలుకు నోచుకొనకపోగా ఈ అంశం మరుగునపడిరదని, ఇటీవల కాపులకు 5శాతం రిజర్వేషన్ అంశం కోర్టులో కొందరు వేసిన పిటిషన్ విచారణ జనవరికి వాయిదా పడిరది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ఏప్రెల్‌లో ఎన్నికలు జరుగడంతో ఇక రిజర్వేషన్ అందని ద్రాక్షేనా అని పలువురు కాపులు వ్యాఖ్యానిస్తుండేవారు. రాష్ట్రంలో ఎన్నికల్లో కీలకంగా మారుతున్న కాపులు ఎన్నికల అనంతరం కరివేపాకులాగా అవుతున్నారని వారభిప్రాయపడుతున్నారు. అనాదిగా ఎన్నో ఉద్యమాలు జరిగినా కాపుసంఘ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం దాదాపు20లక్షల మందితో మహెూద్యమం, దీక్ష నిర్వహించగా నాటి ప్రభుత్వం ఉద్యమాన్ని అణగదొక్కిందని, దీక్షను భగ్నం చేశారని, హింసాత్మకంగా వ్యవహరించారని, అక్రమ ‌కేసులు బనాయించారని వారు ఆవేదనతో చెబుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం కాపుల రిజర్వేషన్ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన ఎన్‌డికూటమి ప్రభుత్వంపై అందరూ ఆశలుపెట్టుకున్నారు. ఎలాగో చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, బిజెపి కాపులకు రిసర్వేషన్ కల్పించేందుకు ఇష్టమే అయినందున ఇకన్నైనా తమ లక నెరవేర్చాలని కాపులు కోరుతున్నారు. రాష్ట్రంలోని పాతజిల్లాలవారీగా చూస్తే నెల్లూరు జిల్లాలో 15శాతం, అనంతపురంలో 20, చిత్తూరులో 22, కడపలో 25, తూర్పుగోదావరిలో 25, గుంటూరులో 20, కృష్ణాలో 20, కర్నూలులో 15, ప్రకాశంలో 20, శ్రీకాకుళంలో 20, పశ్చిమగోదావరిలో 23, విశాఖ పట్టణంలో 22, విజయనగరం జిల్లాలో 28శాతంగా కాపులున్నారని చెబుతుంటారు. అయితే 2014లో ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు కేంద్రప్రభుత్వం నుండి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన ఇబిసిలకు 10శాతం రిజర్వేషన్‌లో 5శాతం కాపులకు కేటాయించేలా నిర్ణయించి ఈమేరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రానికి పంపారని, అనంతరం అధికారంలోకి వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆ అంశాన్ని కనుమరుగు చేశారని వారు చెబుతున్నారు. కానీ 50శాతం రిజర్వేషన్ అనేది రాష్ట్ర ముఖ్యమంత్రుల చేతుల్లో లేదని, అయితే కేంద్రప్రభుత్వం కూడా అనాదిగా ముక్తకంఠంతో కోరుతున్న కాపుల బిసి రిజర్వేషన్ విషయం పట్టించుకోవడం లేదని, ఏ ప్రజాప్రతినిధి కూడా అందుకు యత్నించడం లేదని, కాపు, తెలగ, బలిజ, ఒంటరి పేర్లతో రాష్ట్రంలో అధికంగా ఉన్న తమను ఎన్నికల సమయంలో ఓట్‌బ్యాంకుగా వాడుకునేందుకు యత్నిస్తుంటారని, బుజ్జగిస్తుంటారని, అంతర్గత కలహాలు సృష్టిస్తుంటారని, పబ్బంగడుపుకొని వదిలేస్తుంటారని కాపు సంఘ నాయకులు వెలిశెట్టి శ్రీహరిరాయల్ తదితరులు చెబుతుంటారు. కాపులు రాజకీయంగా ఎదిగితే తమ మనుగడకు ముప్పుగా భావించి వైసిపి తదితర రాజకీయపార్టీల వారు బిసిల జాబితాలో చేర్చకపోగా ఉద్యమాలను అణగదొక్కుతుంటారని, కాపుల పట్ల అభిమానం చూపినట్లే నటించి కాలం గడుపుకుంటుంటారని వారు ఆవేదనతో వ్యాఖ్యానిస్తున్నారు. కాపులకు రిజర్వేషన్ లేనందున విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కోల్పోతున్నామని వారు వాపోతున్నారు. గతంలో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య కాపులకు బిసి రిజర్వేషన్ కల్పించగా మద్రాసురాష్ట్రం నుండి విడిపోయినప్పటినుండి కాపులపై కుట్రపన్నారని, రిజర్వేషన్ సౌకర్యం రద్దుచేశారని, ఎలాంటి కమీషన్‌లు కూడా లేకుండా రద్దు చేశారని, ఉద్యమించిన కాపులకు కాసు బహ్మానందరెడ్డి, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌టిరామారావు, నారా చంద్రబాబునాయుడు తదితరులు హామీలిచ్చినా అమలు చేయలేదని, జగన్మోహన్‌రెడ్డి అసలు పట్టించుకొనకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారని వారంతా ఆవేదనతో చెబుతున్నారు. రాష్ట్రంలో 1910 నుండి 1956 వరకు, 1961 నుండి 1966 వరకు తెలగ, బలిజ, కాపులు బిసిల జాబితాలో ఉండేవారని, అనంతరం ఎలాంటి కమీషన్‌ల నివేదికలు లేకుండానే రద్దు చేశారని, అన్నిరంగాల్లో వెనుకబడిన కాపు, బలిజ, తెలగ, ఒంటరి సంఘీయులు బిసిల జాబితానుండి తొలగించినందున విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, ఎన్ని ఉద్యమాలు నిర్వహించినా ఫలితం లేకపోయిందని, ఎవరూ కనికరించలేదని కాపులు తీవ్ర మనోవేదనతో ఉన్నారు. తమ రిజర్వేషన్లపై 1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అమలు చేయనందున తాము తీవ్రంగా నష్టపోతున్నామని కర్నాటక, తమిళనాడుల్లాగా రిజర్వేషన్ 69శాతంకు పెంచాలని కోరినా, 2004, 2009లో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు కూడా నెరవేరలేదని వారు మనోవేదన చెందుతున్నారు. కాపుల్లో కొన్ని కులాలు కొన్ని జిల్లాల్లో బిసిలుగా, మరికొన్ని జిల్లాల్లో ఓసిలుగా ఉన్నారని, అందరికీ రిజర్వేషన్ సౌకర్య సాధనకు మళ్ళీ అదునుచూసి ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు తమ రాష్ట్ర నాయకులు యోచిస్తున్నారని వారు చెబుతున్నారు. మరి నూతన ప్రభుత్వం వారి విషయం పరిశీలిస్తుందేమో చూడాల్సి ఉంది.

# కావలి కాలువ పూడికతీత పనులు చేపట్టాలి

**ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి**

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల రైతాంగానికి సోమశిల జలాలను పుష్కలంగా అందించేందుకు వెంటనే కావలి కాలువ పూడిక తీత పనులు ప్రారంభించి మండల రైతాంగాన్ని కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావి మాల్యాద్రి కోరారు. ఆదివారం మండల కేంద్రమైన జలదంకి లోని సురే చెంచు రెడ్డి భవన్ సీపీఎం కార్యాలయంలో జలదంకి మండల సిపిఎం కార్యదర్శి మేలంగి అంతోని బాబు, మండలం రైతు సంఘం నాయుకులు గడ్డం మాల్యాద్రితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాల్యాద్రి మాట్లాడుతూ.. కావలి కాలువ ద్వారా 1000 క్యూసిక్కులు నీరు పారే విధంగా దివంగత సిపిఎం నాయకులు, అల్లూరు మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య అప్పటి అధికారులతో కలిసి కావలి కాలువను పరిశీలించారని తెలిపారు. మూడు సంవత్సరాల నుండి సోమశిలలో సాగునీరు ఉన్నప్పటికీ కాలువ పూడిపోయి ఉండడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు చేరటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావలి కాలువ జమ్ముతో, మట్టి దెబ్బలతో పూడిపోయి ఉందని కాలువకి ఇరువైపులా గట్లు కొన్ని ప్రాంతాల్లో దెబ్బతిని ఉన్నాయని తెలిపారు. కాలువ




మరమ్మత్తులు చేస్తే జలదంకి మండల రైతాంగానికి సమృద్ధిగా నీరు అందుతుందని పంటలు బాగా పండి వ్యవసాయ కార్మికులకు జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి కాలువని మరమ్మత్తులు చేయక తగిన మోతాదులో నీరు రాక రైతులు చివర భూమికి నీరు రాక పంటలు సరిగా పడటం లేదన్నారు. వెంటనే కాలువని మరమ్మతులు చేయించి మండలంలోని అన్ని చెరువులకు, మేజర్ కాలువలకు సాగునీరు అందే విధంగా చూడాలని కోరారు.

# వైభవంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం తెల్లపాడు గ్రామంలో శ్రీ సీతారాముల నూతనవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని సీతారామాలయంలో జీర్ణోద్ధరణ పనుల అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. నూతన ఆలయంలో సీతా రామ విగ్రహాలతో పాటు లక్ష్మణ స్వామి ఆంజనేయస్వామి విగ్రహాల సైతం ప్రతిష్ట చేశారు. ప్రధాన అర్చకులు యద్దనపూడి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో రిత్వికలు కావలికి చెందిన నరసింహ శాస్త్రి తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం చేశారు. ఆలయ శిఖరంపై కలిసేస్తాపన చేసి కుంభాభిషేకం చేశారు. మూలమూర్తులకు అభిషేకాలు చేసి అనంతరం అలంకరించారు. ప్రతిష్టానంతరం సీతారాముల కళ్యాణం ఆలయ మండపంలో నిర్వహించారు. వందలాదిమంది గ్రామ ప్రజలు వారి బంధువులు చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ప్రతిష్టానంతరం మొదటగా గోదర్శనం కన్యాదర్శనం స్పటిక దర్శనం నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు మూడు రోజులపాటు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అచ్చుమాంబ పొంగళ్ళు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చుమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కలపవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో కావలి డివిజన్ బులియన్ అండ్ పాన్ బ్రోకర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రారంభం కాబోతుందని దీని ద్వారా కావలి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు. బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. న్యాయంగా వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకు ఎప్పుడు అండగా ఉంటామని ప్రజలు పాలకులు, వ్యాపారులు అందరి కలిసికట్టుగా కావాలని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ నూతనంగా ఎన్నికైన బులియన్, మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం చేశారు.

# విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానం

- స్కాలర్ షిప్‌లు తీసుకునే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలి
- 220 మంది గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు
- టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విద్య ద్వారానే గౌడ సంఘీయుల బిడ్డలు ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ఆదివారం నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కోసూరు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న కల్లుగీత కార్మికుల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు. విద్య తోనే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. కల్లుగీత కార్మికులందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు. నేడు స్కాలర్ షిప్ లు అందుకునే గౌడ విద్యార్థులు స్కాలర్‌షిప్పులు ఇచ్చే స్థాయికి జీవితంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారుస్కాలర్ షిప్‌లు ఇచ్చే స్థాయికి జీవితంలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు డైరీలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా నిరంతరం కష్టపడాలని సూచించారు. స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ డైరెక్టర్ వెంపులూరు నాగూరు మస్తానయ్య మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా దివంగత కోసూరు గోవిందయ్య గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా 220 మంది విద్యార్థులు గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. వారికి ఐదు వేల నగదు తో పాటు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెబ్ డిప్యూటీ కమిషనర్ తిరగా బత్తిన శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి నాయుడు రాంప్రసాద్, వి.ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుడుమల అశోక్ రావు, గవర్నమెంట్ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బదుగు కృష్ణమూర్తి, కోవూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ వెంకట చలపతి, రావుల లావణ్య గౌడ్, నడవడి ముత్యం గౌడ్, ఆలపాక శ్రీనివాసులు, రాజా గౌడ్, చిన గోవింద తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటలో నూతనవిద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లో ట్రాన్స్కో ఏఇ నిరంజన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు స్థానిక నగారా ఖానా,నుండి దర్గా మొదటి గేటు ఎదురుగా ఉన్న దొరసానమ్మ తోట వరకు, ఆదివారం నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ అధికారి ఏ.నిరంజన్ మాట్లాడుతూ పాత విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని సర్పంచ్ షేక్. తాజ్ ఉన్నిశా జిలాని, మా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ మేరకు పాత విద్యుత్ స్తంభాలు స్థానంలో 12 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎంతో కాలంగా ఉన్న సమస్యను తీర్చినందుకు విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాబోయే గంధ మహోత్సవాలకు ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారుఈ విద్యుత్ స్తంభాల ఏర్పాటులో ఏఎస్పేట విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనం అందుకున్న గంగమ్మ

**పోతురాజుల వీరంగం, భక్తుల పూనకాలతో పట్టణానికి సరికొత్త శోభ**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీ గంగమ్మ కొలుపు మహోత్సవం రానే వచ్చింది. పొదలకూరులోని గంగమ్మ అమ్మవారు బోనాలు అందుకోను న్నారు. డప్పు సప్పుళ్ళు, తీన్మార్ స్టెప్పులతో పట్టణం మారుమోగింది. పోతు రాజుల వీరంగం, భక్తుల పూనకాలతో పొదలకూరు సరికొత్త శోభను సంత రించుకున్నది. కొలుపు మహోత్సవంలో భాగంగా మూడో రోజైన ఆది వారం బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. అమ్మవారికి బోనాలు సమర్పించే ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. అధిక సంఖ్య లో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చాలని, చల్లగా చూడాలని కోరుతూ బోనాలను సమర్పించి మ్రొక్కులు తీర్చుకు న్నారు. డప్పు, డోలు, కొమ్ములోళ్ళ విన్యాసాల మధ్య మహిళా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలను తలపై పెట్టుకుని అమ్మవారికి సమర్పిం చారు. పంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలంతా ఎలాంటి రోగాల బారిన పడకుండా క్షేమంగా ఉండాలని, పంటపొలాలు, మనుషుల జీవితాలు పచ్చగా ఉంచమని గంగమ్మతల్లిని కోరుకున్నారు. శక్తి స్వరూపం అయిన అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నారు. ఈ ఏడాదికి తాము అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది యాట కోసి, జాతర మరింత ఘనంగా నిర్వహిస్తామని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల మద్దిరిళ్ళ నరసింహులు యాదవ్, కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యాక్టివ్ సూపర్వైజర్ విధుల నుంచి తొలగింపు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి సెక్టార్ యాక్టివ్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న కళావతిని విధుల నుంచి తొలగించినట్లు ఇన్చార్జి సీడీపీవో పద్మావతి ఆదివారం తెలిపారు. ఒకే పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాలను విలీనం చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా మమ్మాదాపురం. పాపన్నగారిపల్లి పంచాయతీల అంగన్వాడీల కేంద్రాలను విలీనం చేశారు. దీంతో గ్రామస్తులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో వారి ఆదేశాల మేరకు ఆమెను యాక్టివ్ సూపర్వైజర్ విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు.

## గుడిపల్లిపాడులో నూతన విగ్రహ ప్రతిష్ఠ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం లోని గుడిపల్లిపాడు ఎస్ఎల్వి రాయల్ ఎస్టేట్‌లో నూత నంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ జరగనున్నది ఈనెల 14వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహ కులు తెలిపారు. 14వ తేదీన మహా సంకల్పం, పుణ్యాహ వాచనంతో మొదలు 15,16,17 తేదీల్లో విశేష పూజలు, హోమాలు గ్రామోత్సవం 18వ తేదీన శిఖర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ కళ్యాణ ఉత్సవం 19వ తేదీన రథోత్సవ కార్యక్రమం జరుగుతుంది.

## మాతమ్మవారికి వైభవంగా పొంగళ్ళు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు గ్రామంలో అరుంధతి వాడలో వెలసి ఉన్న మాతమ్మ అమ్మవారికి ఆదివారం ఉదయం నుండి భక్తుల ఆనందోత్సవాల మధ్య మాతమ్మ అమ్మవారికి వైభవంగా పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూరు గ్రామ మాజీ సర్పంచ్ దండు శేషయ్య, అరుంధతి వాడ యూత్ పాల్గొన్నారు.

**రంగనాథ దేవస్థానంలో..**

## రాత్రి నిద్రకు అనుమతి అవసరం

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం చాలా పురాతనమైనది. ఈ దేవస్థానం నందు అనాదిగా వస్తున్నసాంప్రదాయములు ప్రకారం పూజా కార్యక్రమములు దేవస్థానం నిర్వహణ చేయడం జరుగుతున్నాయి. గతంలో రాష్ట్రంలో జరిగిన వివిధ సంఘటనలదృష్ట్యా భద్రత దృష్ట్యా రాత్రి వేళల్లో నిద్రించుటకు ఇతరులు ఎవ్వరిని దేవస్థానం లోనికి అనుమతించుట లేదు. గోపురం ముందు ఉన్న మండపంలో నిద్రించవచ్చు. తిరుమలకు పాదయాత్రగా వెళ్లు భక్త బృందములకు నగరంలోని ధార్మిక సంఘంలో వారు వసతి ఏర్పాటు చేయువారు దేవస్థాన కార్యాలయ పనివేళ నందు విచ్చేసి ఆధార్ నెంబర్, సెల్ నెంబర్, అడ్రస్ ఇచ్చి సంప్రదించినచో వారికి దేవస్థాన కళ్యాణమండపంలో భక్త బృందం వారికి వసతి ఇవ్వబడునని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

## ప్రముఖ ఆలయ అర్చకుడు మృతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని డీసీపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఆలయ అర్చకుడు, పురోహితుడు చింతలపల్లి లక్ష్మీ నరసయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. గత 40 సంవత్సరాలకు పైగా మండలంలోని పలు గ్రామాల్లో వేలాది కుటుంబాలకు పురోహితం వహిస్తూ పేరు ప్రఖ్యాతలు గాంచాడు. అంతేకాకుండా గ్రామంలోని ఆలయంలో ఆలయ అర్చకుడుగా కూడా పనిచేశాడు. మండలంలోనే కాకుండా సమీపంలోని ఉన్న మండలాలైన అనంతసాగరం, దుత్తలూరు, వింజమూరు మండలాల్లో పురోహితుడుగా పేరు సంపాదించుకున్నాడు. ఆయన మరణ వార్త వినగానే ఒక్కసారిగా ప్రతి ఒక్కరి మనసులో బాధను రేకెత్తించింది. ఈ తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు పలువురు సంతాపం వ్యక్త పరిచారు. మృతి చెందిన లక్ష్మీనరసయ్యను సోమవారం డిసిపల్లిలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుమారుడు మధుసూదన శాస్త్రి తెలిపారు.

## శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నాడు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి అభిషేకం మరియు తిరుప్పావడ సేవ, విశేష పూజలు ప్రధాన అర్చకులు శ్రీ భాస్కరా చార్యులు గారి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి. పై పూజ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి ఎం.సుధీర్, ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులకు సన్మానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆదివారం కావలి ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ కార్యాలయం నందు ఇటీవల కాలంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి నందు వివిధ విభాగాల్లో సేవలందించిన కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు పివి రమణయ్య కు అలాగే ఇటీవల కాలంలో శ్రీకాళహస్తి నందు యువతరం సేవా సమితి ద్వారా స్వచ్ఛంద సేవలో చురుగ్గా ప్రజలకు సేవలు అందించిన ఆప ద్బాంధ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, రాజ్యలక్ష్మి దంప తులకు, టైం టు టైం హెల్ప్ సంస్థ అధ్యక్షులు నంది పాటి రమేష్‌కు సేవారత్నం అవార్డు ప్రధానం చేసిన సందర్భంగా వీరు అందరికీ కావలి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పైన కనపరిచిన అవార్డు గ్రహీతలకు దృశ్యాలువ పుష్పగుచ్చములతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవాధ్యక్షులు ఖాదర్బాషా మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు అనేక విధములుగా సహాయ, సహకారాలు అందించి సామాజిక సేవా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనిన రమణయ్య మసూదన్ రావు దంపతులకు రమేష్‌లకు గుర్తింపు రావడం చాలా ఆనందకరంగా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఖాదర‌భీ, గుడ్ మెన్ ట్రస్ట్ బ్రహ్మయ్య, రామచంద్రయ్య, గ్రామీణ వైద్యులు మస్తానయ్య, సుభాష్ చంద్రబోస్, రాజయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.




## నరకుడి-శ్రీకాళహస్తి

- ఈతరంవారు రైలుకూత వినేనా
- గతబడ్జెట్‌లో కేంద్రనిధులు రూ.450కోట్లు
- ఈ దపా నిధులాసే నిల్
- రాష్ట్రనిధులు ప్రశ్నార్థకం

# రైల్వేమార్గం పురోగతి సాధించేనా !



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాతో పాటు ప్రకాశం, గుంటూరు, చిత్తూరు తదితర మెట్ట జిల్లాలకు ఎంతో ప్రయోజకరమని భావిస్తున్న, ఆయా ప్రాంతాల ప్రజలను దశాబ్దాలతరబడి ఊరిస్తున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పురోగతి ఎప్పటికి సాధిస్తుందో, ఈతరం వారు ఈమార్గంలో రైలుకూత వింటారోలేదో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం 2021నాటికే పూర్తయ్యేలా ప్రభుత్వాలు నిర్ణయించినా ఈ రైల్వేలైన్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగతుండడం, 2020-21 బడ్జెట్‌లో రాష్ట్ర వాటాగా నిధుల కేటాయింపు జరగలేదని ఈ విధంగా అభిప్రాయపడుతున్నారు. కాగా 2021-22 ఆర్థిక సంవత్సరంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం ఈ రైల్వేలైన్‌కు అత్యంత ఆశాజనకంగా 1501కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. 2022-23 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌లో 202కోట్ల రూపాయలు కేటాయించారు. తాజాగా 2024-25 బడ్జెట్‌లో 450 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. ఇటీవల బడ్జెట్‌లో మాత్రం కేంద్రం నిధులకేటాయింపు ఊసే లేదు. అయితే కేంద్రం నిధులు కేటాయిస్తున్నా సమ వాటాగా రాష్ట్ర ప్రభుత్వం అంతేమొత్తం కేటాయించాల్సి ఉండగా గత ఐదేళ్ళ బడ్జెట్లు గమనించాక బడ్జెట్‌లో నిధులు కేటాయించనందున నిరాశగానే ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో మాత్రం ఈ రైల్వేలైన్‌కు అన్ని పార్టీల నాయకులు అనూహ్యంగా ప్రాధాన్యత హామీలిస్తుంటారే తప్ప అనంతరం ఆ ధ్యాస ఉండడం లేదని కూడా పలువురు చర్చించుకుంటుంటారు. ఈతరంలో పెద్దవాళ్ళెక్కితే తాము ఈమార్గంలో రైలును చూడబోమని అంటుంటారు. అయితే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో బడ్జెట్ అనగానే ఈదపా మరింత ప్రాధాన్యత లభిస్తుందేమో అంటూ కొండంత ఆశలు పెట్టుకోవడం, అనంతరం నిరాశచెందడం పరిపాటిగా ఉంది. అనాదిగా నెల్లూరు జిల్లాలో ముగ్గురు ఎంపిలుంటుండడం, ఇతర ప్రాంతాల్లో కూడా నెల్లూరీయులు ఎంపీలుగా, కేంద్రమంత్రిగా ఉండడం, వారు అనేక దపాలుగా హామీలివ్వడం, తమవంతుగా వారు గతంలో ప్రయత్నాలు చేసి ఉండడం తెలిసిందే. 2010 నుండి బడ్జెట్‌లో ఆశించిన మేరకు నిధులు కేటాయించనందున ఈరైల్వేలైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కొంతవరకు వేగంగా పనులు జరుగుతుండగా నెల్లూరు జిల్లాలో భూసేకరణకు నిధులు కేటాయించలేదని, అరాకొరా పనులు మాత్రమే జరుగుతున్నందున రైల్వేలైన్ నిర్మాణం నిరాశాజనకంగా ఉందని పలువురు భావిస్తుండేవారు. మెట్టప్రాంత ప్రజల 3దశాబ్దాలకలగా ఉన్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు నిధులు కేటాయించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ తరచూ ఆందోళనలు చేస్తుండడంతోపాటు ఏదాది క్రితం ఆమరణ నిరాహారదీక్ష కూడా చేపట్టగా అధికారులు తాత్కాలికంగా హామీలిచ్చి విరమింపజేశారు. ఆయన మాత్రం ఈరైల్వేలైన్ పూర్తిచేయాలంటూ తనవంతుగా పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు. కాగా ఈదపా అటు కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం రాగా ఇటు రాష్ట్రంలో కూడా ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపిల ప్రభుత్వం ఏర్పడింది. దాంతో ఇకన్నైనా ఈ ప్రాంత ప్రజల చిరకాలకోర్కె నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గం పురోగతి సాధించగలదని సర్వత్రా ఆశతో ఎదురు చూస్తున్నారు.

### ఆత్మకూరు ఆశలు తీరేదెన్నటికో..

నడికుడి-శ్రీకాళహస్తి రైలు మార్గంపై ఆత్మకూరు ప్రజలు ఎంతో ఆశలు పెటుకున్నారు. మెట్టప్రాంతమైనందున రైలుమార్గంతో అభివృద్ధి జరుగుతుందని ఈప్రాంత ప్రజల్లో గంపెడంత ఆశలున్నాయి. నాలుగు జిల్లాల మెట్టప్రాంతప్రజల ఆశావహవ ఈ రైలుమార్గం అంటుంటారు. ఈరైలుమార్గం ప్రతిపాదనలల్లో తొలిదశ 45.5 కిలోమీటర్లు పిడుగురాళ్ళ, శావల్యాపురం, రెండోదశగా 41.95 కిలోమీటర్లు గుండ్లకమ్మ దర్శి, వెంకటగిరి-ఆల్తూరుపాడు, 3వదశగా 95.5 కిలోమీటర్లు దర్శికనిగిరి, ఆల్తూరుపాడు -వెంకటాపురం, 4వదశగా 126.16 కిలోమీటర్లు కనిగిరి-ఓబులాయపల్లి - వెంకటాపురంలుగా నిర్ణయించి 160వంతెనలు, 28ఆర్‌వోబిలు, 144ఆర్‌యుబిలు, పిడుగురాళ్ళ, శావల్యాపురం, వినుకొండ, గుండ్లకమ్మ, వెంకటగిరి రైల్వేస్టేషన్లతోపాటు నూతనంగా నకిరేకల్లు, రొంపిచర్ల, వినుకొండ, దర్శి, పొదిలి, గొట్టువారిపల్లి, కనిగిరి, బలిపల్లి, పామూరు, గోళ్ళవారిపల్లి, వింజమూరు, ఆత్మకూరు, ఓబులాయపల్లి, వెంకటాపురం, ఆదూరుపల్లి, రాపూరు, వెల్లంపల్లి, ఆల్తూరుపాడుల్లో స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. గతంలో పనబాక లక్ష్మీ కేంద్రమంత్రిగా, ఎంపిలుగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, చింతా మోహన్, గుంటూరు జిల్లాకు చెందిన ఎంపిలు ఈ రైలుమార్గం గురించి పలుదపాలు పార్లమెంటులో చర్చించారు. నిధులు కేటాయించాలని, త్వరితగతిన నడికుడి రైలుమార్గాన్ని పూర్తిచేయాలని కోరారు. తమవంతుగా యత్నించారు. బ్రిటీష్‌హయాంలోనే ఈరైలు మార్గం యోచన రాగా స్వాతంత్ర్యానంతరం తరచూ పాలకులు హామీలివ్వడంతోపాటు అనేక సర్వేలు నిర్వహించారు. గుంటూరు జిల్లా నడికుడి నుండి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి వరకు ఈరైలు మార్గం నిర్మిస్తే మెట్టప్రాంతాలైన కారంపూడి, వినుకొండ, కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు, డక్కిలి, వెంకటగిరి, తదితర ప్రాంతాల మీదుగా రైలుమార్గ నిర్మాణం బహుళ ప్రయోజనకరమని అందరూ భావిస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఈ రైలు మార్గంలో రైళ్ళ రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండబోదని, తిరుపతి, చెన్నైలకు రవాణా సౌకర్యవంతంగా, దూరం తగ్గడం జరుగుతుందని, ఈప్రాంతాల్లోని మిర్చి, వర్జీనియా పొగాకు, నిమ్మ తదితర ఉత్పత్తుల రవాణా సునాయాసంగా ఉంటుందని, తద్వారా గిట్టుబాటు ధరలు లభిస్తాయని అందరూ భావిస్తుంటారు. కానీ ఎన్ని రైల్వేబడ్జెట్లు వచ్చినా ఈరైలు మార్గానికి మోక్షం లభించడం లేదని, గత యుపిఏ ప్రభుత్వం బడ్జెట్‌లో రెండుదపాలు మొండిచేయి చూపిందని పలువురు విమర్శిస్తుండేవారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం వంతున నిధులు వెచ్చించేలా నిర్ణయం కాగా ఆప్రకారం రెండు ప్రభుత్వాలు భూసేకరణకు, నిర్మాణ పనులకు నిధులు సమకూర్చనందునే జాప్యం జరుగుతుందని సర్వత్రా భావిస్తున్నారు.

### మెట్టప్రాంతాలకు వరప్రాదం

నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నిర్మించడం మెట్ట ప్రాంతాలకు వరంగా అందరూ భావిస్తుంటారు. 420 కిలోమీటర్ల నిడివిగల ఈ రైలుమార్గం నిర్మిస్తే హైదరాబాదు-చెన్నై, తిరుపతిల మధ్య దూరం బాగా తగ్గుతుంది. 1983లో రైల్వేశాఖ ఈరైలుమార్గం గురించి ప్రాథమిక సర్వే జరిపి 180కోట్ల రూపాయల వ్యయ అంచనా వేశారు. ఈ అంచనాలు ఏళ్ళు గడిచాక విపరీతంగా పెరిగి గత ఎన్నికలనాటికి 1314కోట్లకు పెరిగిగి నేడు 2298కోట్లకు చేరుకుంది. ప్రస్తుతమైతే ఇంకా జాప్యం జరిగితే మరింతగా పెరిగిందని చెబుతుంటారు. ఈరైలు మార్గం పూర్తయితే ఈప్రాంతంలో అభివృద్ధి జరుగతుందని, ఇతర ప్రాంతాలవారికి ప్రయాణ భారం తగ్గుతుందని, ఈప్రాంత వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యం పెరుగుతుందని, ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తుంటారు. కానీ గత కేంద్రబడ్జెట్‌లో, ఈదపా రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు నిరాశ మిగల్చగా కేంద్రబడ్జెట్‌లో 2018-19లో 750కోట్లు, 2019-20లో 1198కోట్లు, 2020-21లో 1501కోట్లు, 2023-24లో 220కోట్లు, తాజా బడ్జెపట్‌లో 450కోట్ల రూపాయలు కేటాయించారు. కానీ రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించనందున పురోగతి సాదించే పరిస్థితి లేదని అభిప్రాయపడుతున్నారు. నెల్లూరు జిల్లాలో అన్ని సర్వేలు గత ప్రభుత్వ హయాంలో వేగవంతంగా నిర్వహించి అన్నీ సిద్ధం చేయగా నిధులులేనందున భూసేకరణ జరగలేదని భావిస్తున్నారు. ఇప్పటికైనా నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి నడికుడి రైలుమార్గం ఏర్పాటుకు తగినంతగా నిధులు రాబట్టి వేగవంతంగా పనులు పూర్తిచేయించి ఈ ప్రాంతాల ప్రజలకు రైలుయోగం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు. ఈ రైలు మార్గంపై అందరూ ఎంతో ఆశలు పెటుకున్నారు. మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంకేటాయించినంత నిధులు కేటాయించి రైలుమార్గం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, మెట్టప్రాంతాల ప్రజల కలసాకారం చేయాలని సర్వత్రా కోరుతున్నారు.